సాహితీస్రవంతి

స్కెచ్:

కథకాని వాస్తవం

శ్రీ సి. హెచ్. చక్రవర్తి

రామనాథానిది రంగనాథపురం.

ఆరని చదువుకునే నాటి వూహలు నిజమయితే సబ్‌ఇన్‌స్పెక్టర్ అయ్యేవాడు. ఏ వూహలూ లేక ఏదో ఒకటి ఉద్యోగం దొరికితే దాణా అనుకొనే రోజుల్లో ఐదువందలు అయ్యాడు.

అదీ బ్రహ్మ ప్రళయంగా నిద్దించింది. అనటానికి అనేకముంది పాత్యమున్నాయి. వెయ్యిరూపాయలు - వడ్డీ - పెరుగుతూ కనిపిస్తూనే వున్నయ్.

వచ్చే జీతంతో జీవితం గడుస్తుందే కాని- వెయ్యి రూపాయల వడ్డీలో ఈ నాళ్లు సంవత్సరాలఉద్యోగకాలంలో జమవడిన వయాపైసాలు, అసలు లేవు.

అది అరని తప్పని ఎవరో ఒకరు అన్నప్పటికీ - వాస్తవంగా ఆలోచిస్తే - అలా అనటం నిజంకాదు పెళ్లి కాకపోతే కొద్దో గొప్పో వెనుకేసేవాడే: కర్మకాలి వుద్యోగంతో పాటు అది కూడా అయింది కనుక - ఏమీ మిగలకుండా పోయిందని రెండు సంవత్సరాలు భార్యతో సంసారం చేసి పిల్లవాణ్ణి కని పుట్టింటి నుంచి తనింటికి వచ్చుంటే తెల్పింది.

తెల్పిన విషయంపట్ల జాగ్రత్తగా మనలు కోపం ధర్మం కనుక ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో మరో నాలుగు వందలు అప్పుకావటం తిరిగి భార్య పురికి వెళ్ళటం కూడా జరిగింది.

తండ్రి వచ్చి పరిస్థితి చూచి ఆశ్చర్యపడి పోయి ..ఏమిటిరా ఇదీ? అంటే సమాధానం లాకపోవటం అటుంది పాపం తెల్ల మొఖం వేశాడు.

అయినా అది దాని తప్పుకాదు.

ఈ సారి కూతురు.

బుట్టబొమ్మలాంటిదే గా, ఎర్రగా, అందంగా వుంది.

కొద్దిగా గర్వం కలిగింది కూతుర్ను చూసుకొన్న పిదప రామనాథానికి భార్య ఆరోగ్యం- పిల్లల ఆరోగ్యం-ఇక పోతే తన వ్యవహారం ఇవన్నీ కలసి.

రెంటోవేలువిపూర్తిచేయప్రయత్నించనయ్.

అర్థంకాలేదు పరిస్థితి రామనాథానికి.

ప్రయత్నించాడు- స్థితిని మార్చుకునేయత్నం.

ఊహూ!

పైసేవల్లు కుదుర్చుతున్నారు.

వాటి ద్వారా కొద్దిగా ఆదాయం పెరిగింది అయినా ఏం లాభం-ఇదీ కూర్చాళ్ళ ముత్యాలే అయింది.

కారణం స్పురించలా?

పైగా పాండవ అరణ్య వాసాన్ని గుర్తు జేసే ఓపల్లెటూరికి ఇదిరైల అక్కడికెళ్ళి తిరిగ్గా ఆలోచిస్తేగాని బోధపడింది అసలు విషయం.

హెడ్మాస్టరుకొచ్చే ఆదాయం చెదిందని, ప్రెసిడెంటును కాకా పట్టటం. ఎం. డి. తోటకుందువు కావటం వగైరా.

నాల్గు తిట్టాడు ఏళ్లై పైళ్ళ దూరంలోవున్న హెడ్మాస్టరును గాలి మోసుకెళ్తుందో లేదో ఈ వాగుల్ని, వరదల్ని, దాటి అతనికి మాత్రం ఏం తెలుసు.

కనకొద్ది అలా అనిపించి చేశాడు. అంటే ఇప్పుడు అతను ఉంది మాత్రం పల్లె అనటానికి వీల్లేదు.

రైతులు ఎవ్వరూలేరు:

పైగా ఏవర్జంవాడులేదు, ఒక్క లందాడీలు తప్ప.

'ఇదిబిడి' అని ఒక తండా నాయకుడు చూపించిన తరువాత 'ఇదా! ఇదా!' అన్నాడు నోరుతెరచి రామనాథం.

అతను ఆశ్చర్యంనుంచి తేరుకొనే లోపల ఓరెండు వందిక్కొట్లు దబదబా కన్నులో ఎరికినయ్. గుంటచేసుకొని ఏరసంగా వదుకొనివున్న ఓ ముసలిఒక్క లేచి తన్ని విదిలించుకొని వచ్చిన మనుష్యుల్ని వాసన చూసి, అట్టుకుంటూ-దా అన్నట్లు బయటికి నడిచింది

తను ప్రవేశించాడు.

చుట్టూ చూసి, ఇక్కడ తప్పానిని ఒకర్ని చేశారే అతనేడీ: అని అడిగాడు. ఈ సంవత్సరం, ఇక్కడికి ఎవరూ రాలేదు అన్నాడతను.

"ఎంతమంది పిల్లలున్నారో బళ్ళో" అడిగాడు దిగాలుగా.

చుట్టూ తేరిపార చూచి ఏరీ అన్నాడు తమతర్కిస్తూ నాయకుడు. అవును మరి తన ఏడటం లేదుగా: తన ప్రశ్నకు తనకే నవ్వొచ్చింది.

తేరుకొని అడిగాడు రామనాథం

ఏడుదెంతమంది వున్నారు.

"వన్నెండు మంది"

'మరి ఈ యేడు!" అడుగుతూనే నాలక్కడుచుకొన్నాడు పొరపాటుకి. కొద్దిసేపుండి అతను వెళ్ళిపోయాడు.

ఎవరికి పాఠాలు చెప్పాలో అర్థంకాలా. అయినా నీతిపద్యం గనుక - మైం ప్రకారం అది వొదిలిందాకా వుండి బయటకొచ్చాడు.

వెనక్కితిరిగి తేరిపార చూచాడు.

ఓ వెలగ చెట్టు కనిపించింది ఐదివెనుక. దానిచుట్టూ ఈత పొదలు.

కొద్దిదూరంలో ఓపెద్ద మురికిగుంట-దగ్గర కొచ్చాడు గన్నుమంది వాసన ముక్కుకి గుద్ద అర్థంపెట్టుకున్నాడు. పర్చుగా ఉన్నాయి అ పీళ్ళు. పీళ్ళను కనిపించనీయ సంతగా పురుగులూ, దోమలూ హుషారుగా అటూ ఇటూ తిరుగుతూ కనిపించినయ్.

వెనక్కి తిరిగి రెండడుగులు వేశాడు ఓ ముందీ నాలుగు పిల్లలూ అతను విల్చున్నచోటికి తడుగెత్తుకుంటూ తన్నున్నాయ్.

ఇక అక్కడ నిల్వలేకపోయాడు

బడికి ఓ పది గజాలు ముందుకొచ్చి ఆగాడు.

వెనక్కి చూశాడు.

ఇక పదిరోతానంటూంది బడిపాక.

రాటాకుడు గారికి ఎగిరిపోయినయ్ కాబోలు.

రెండు మూడుచోట్ల వెలుతురు యదా విధిగా మట్టిపై పరులున్నది.

ఏదో జరజరా అనిపించి. ఉలిక్కిపడి క్రిందకు చూశాడు.

జెర్రిపోతులాగుంది.ఉరుకుతుంది.

గుండె దుల్లుమంది.

'బతికుంటే బలువాకుతిన్నొచ్చు' అమ్మమ్మ చెప్పిన వేదాంతం గుర్తుకొచ్చింది.

జాగ్రత్తగా, చూచుకుంటూ అడుగులో అడుగు వేసుకు టూ, ఇటికి చేరుకున్నాడు.

భయం భయంగా భార్యవైపు చూశాడు

"ఏమిట డీ" అన్నట్లు ముఖం పెట్టి దగ్గరగా వచ్చింది.

ఏం చెప్పలేకపోయాడు రామనాథం.

చివరకు బుజ్జిగాడు నేర్చుకొన్నవి మాటలు కూడా గుర్తుకు రాలేదు- చెప్తాడుపే

కొద్ది సేపలాగే చూసి వంట ప్రయత్నంలో కెళ్లింది శ్రీమతి.

ఆలోచనలో పడ్డాడు రామనాథం.

ఇక్కణ్ణుంచి ఎలా కదలటం? అన్న దానిపై అతని మనస్సు అకాపికలూగ - అయి పోతూంది బుర్ర వేడెక్కుతుంది. మెదడు కతిగి పోవటం గట్రా. అన్నీ పూర్తి అయినా-

పరిష్కార మార్గం మాత్రం రామనాథానికి స్ఫురించలా.

నాయకుడొచ్చి - "నమస్తే పంతులూ" అన్నాడు. మేకపాలు తెచ్చానన్నాడు.

తీసుకెళ్ళి ఇంట్లో ఇచ్చాడు రామనాథం.

కొద్దిసేపు పిచ్చాపాటి మాటాడిం తరువాత నాయకుడు చెప్పాడు.

'పిల్లలంతా పనుల్లోపడ్డారు. బడికొచ్చే పీలు చిక్కేట్లు లేదుగదా ఎట్లామరి?'

"మరి నే నెవరికి చదువు చెప్పాలి" రామనాథం ప్రశ్న.

"పన్నుదుగుతా వేందదా—"

"అవును. విన్నదుగుతున్నానే - అయినా అసలు ఒక్కరుకూడా ఎవ్వరూ బడికి రాడా!" దీనంగా అడిగాడు.

"ఎట్లా వెన్నం. మొదటినుంచీ నువ్వంటే మలాగే వచ్చేవాళ్ళం. అటూ ఇటూ కాక అద్దెస్తాన వూరి పడికిని - కుదరదు సుంతలూ. నీ యిట్టం."

ఇకనేం చేయాలో తోచలేదు రామనాథానికి.

అయినా మైం ప్రకారం బడికివెళ్లి వస్తూనే వున్నాడు. చివరాలు పైకి వ్రాశాడు - 'పలానా విధంగావుంది పరిస్థితి'అని నెలరోజులు గడిచినా సమాధానం రాలేదు.

అనుకోనిండా ఓ నాడు ప్రెసిడెంట్ ఎం. డి. వో. తీపు కాకులో వూడి వచ్చాడు. దాన్నుబడి దగ్గరి కొచ్చేసరికి - ఓ దాన చింకిపై కూచున్న రామనాథం కనిపించాడు

"పిల్లలేరీ"?

అడిగాడు ప్రెసిడెంటు

రావటంలేదు.

ఏం?

"తిరికలేక'

"ఏ వెందు కిక్కడ అహోరిందాన్" పీరియస్‌గా అడిగాడు ప్రెసిడెంటు

"అది మీకు తెలియాలి" అన్నాడు తకీమని వచ్చుమందింది ప్రెసిడెంటుకు గుద్దులిమి 'విన్ను అదిచేస్తా ఇదిచేస్తా అని విన్పు తొక్కిన కోతిలా ఎగిరాడు ఓ పదినిమిషాలు. మాట్లాడలేదు రామనాథం.

కానీ కాగితం కలంతీసి ఏదో వ్రాసి ఎం. డి. వో. కిచ్చాడు

ఎగాదిగా చూసి - ఏకు ఉద్యోగం వద్దా?- అన్నాడు ఎం. డి. వో. ముఖం మార్చుకొని, ఆశ్చర్యంగా చూచాడు ప్రెసిడెంటు.

నిర్లక్ష్యంగా వద్దు' అన్నాడు రామనాథం.

"ఏం" - ప్రెసిడెంటు.

"ఏం లేదు—

"మళ్ళీ ఇంకేదో వుద్యోగమని మీ నాయనను వెంటవేసుకువస్తే ఇదర దు" అన్నాడు ప్రెసిడెంటు

"మంచిది"

సీరియస్‌గా జీపెక్కి. 'ఇకరా'ని గొణిగాడు ఎం. డి. వో ని

ఇంటికొచ్చాడు రామనాథం.

ఏదో పెద్ద బరువు దించినట్లు తేలికై దూది పింజలాగాయింది శరీరం. ఉల్లాసంగా వుంది మనస్సు.

శ్రీమతి ఎదురుగా టీ పట్టుకొచ్చింది -కప్పు అక్కడ పెట్టి-దగరగా తీసుకొని చెక్కిళ్ళపై పెదవు లాచిందాడు.

విచ్చిరంగా చూసింది శ్రీమతి "మరీ పసి పిల్లలై పోతున్నారంటూ-" తప్పు కొని టీ త్రాగి సామాను పర్దు నాయకుడిదగ్గరి కెళ్ళి ఐండి కట్టించుకొస్తా" నన్నాడు అర్థంకాక, అమోమయావస్థలో పడింది

"నమస్తే పంతులూ' అంటూ పెద్ద మొత్తలోనే ఎదురుపడ్డాడు నాయకుడు

'ఓ నల్గురు పిల్లలను పోగుచేశా' ఉత్సాహంగా చెప్పాడు. ఏదో మెహర్బానీ చేసినట్లు

'రేపట్నుంచి వస్తరు'

'నిమిషించుకోలేదు రామనాథం'

'ఐండి కట్టాలి ఇంటికెళ్తా' నన్నాడు.

తనుబడ్డ శ్రమ వృధాఅయినందుకు కటకట పడ్డాడు నాయకుడు.

ఐండికట్టాడు.

సామానులు నెట్టిపెట్టి రెడీగావుంది శ్రీమతి.

స్వగ్రామం చేరుకొన్నాడు రామనాథం.

తండ్రి మొఖంచిట్లించాడు తనుచేసిన పనికి.

ఊళ్ళో దాలామంది అసమర్థుడనుకొన్నారు.

తోటివాళ్ళు క్రాకూపట్టడు రా అరటూంటే కూడా విన్నాడు. చివరకు పొరిగింటి రోడ్లలు రాబాయి కూడా నవ్వు వెదక అ ది. అయినా ఏమీ వంట పట్టించుకొనే ప్రయత్నం చేయలా రామనాథం.

పైచారూపా చిన దాంట్లో తను దేనికి సరిపోయిన మామూలుగా ప్రమోషన్ వచ్చేదే. ఐర్మకాలి అతను ఏదీ కాలేక పోయాడు.

వచ్చే 7 సంవత్సరాలలో భారత పైన్యానికి కావలసిన నాలుగు మన దేశంలో తయారవుతాయని పైన్ అడ్మిరల్ సోమన్ చెప్పారు.

సంశయధార

శ్రీరావెళ్ళ వెంకటరామారావు

అన్నాతురులై
ఆక్రోశించెడి
అన్నలు బ్రతికే
తెన్నిక లేదా?
ప్రజాధనంతో
మజాలు చేసే
పెద్దల పెడతల
బుద్ధులు మారున?
వెన్నులు విరిగెడి
పన్నుల భారం
ఏటి కేటి కిటు
ఎదుగుట యేనా?
నినాద బహుళ
వినోదములతో
కన్నుల విందా
గారిడి యేనా?
పెంపగ సంపద
పంపకమ్ములో
తమ్ముల నోటిన
దుమ్మే యౌనా?
హద్దులు మీరిన
పద్దతి లక్షలు
చందా పేరున
స్వాహాయేనా?
కమ్మని కబురుల
గుమ్మొనరించే
అయ్యలు మనమొళ
లాలించేరా?
మండే గుండెల
నుండి ఎగసెడి
మంటలు ధూర్తుల
నంటి తరుమవా?
మార్గ దర్శకుల
స్వార్థ పరత్వం
పదవి దాహముగ
పర్యవసించెన?
నెత్తుట తడిసిన
పత్తుల పెలుగులు
గుత్తపు చీకటి
చిత్తొనరించున?
'పర్మిట్' వేటల
బల దర్పముతో
ప్రజా శ్రేయమును
బలిగొనుపేనా?
త్యాగము వెలుగును
రాగము పూయగ
వంతలు చింతలు
అంతరింపవా?

తొలికోడి కూసింది

నైట్ పైజామాల మడతల్లో
ఉన్నిరగ్గుల పందిట్లో
నగ్నంగా రాత్రి నలుగుతున్నప్పుడు
బార్‌లో బ్రాందీ పేళింది
మాగన్నుగా మత్తుజగత్తులో
నాగరికత తూలుతున్నప్పుడు
ఆకాశం కనిపించని పీలింగుల క్రింద
యంత్రాలు వదలిన
నిట్టూర్పుల నెగళ్ళలో
దోమలు జోలపాట పాడుతున్న
దోమతెరల మధ్యన
సౌందర్యం చైతన్యాన్ని పోగొట్టుకున్నప్పుడు
ఇంకాపెలుగుతున్న నగర దివిటీల నీడల్లో
బద్ధకం నడిరోడ్డుమీద
పారిపోతున్న అసురుని
బాహాటంగా కౌగలించుకుంటున్న
పట్టణం మూర్ఖంపై నిలబడి
తొలిసారిగా కోడి కూసింది.
సుప్తిలో సమైక్యం పొందిన
నగర జాతిలో సంచలనం కలిగించాలని
నగరపు మానవత్వాన్ని బంధించిన
పీడ కలల పేటికల్ని పగులగొటాలని
ఆకాశంలో అరవిందాల్లా వెలగబోతున్న
ప్రగతి దీపాలు చూపించాలని
చీకట్ల వల్లెవాటుల్లో ఒదిగివున్న
ఉషాదేవి సౌందర్యం దర్శనీయం కావాలని
కిర్కీరం మీటబోయే ప్రభాతంత్రుల వినాదాలు
పొరుల కళ్ళల్లో, గుండెల్లో ప్రతిధ్వనించాలని
తూర్పు తెంజాయి ఛాయల్లో వికసించే మందారాలు
అందరికీ అందివ్వాలని - ఆనందాన్ని చేకూర్చాలని
అజ్ఞాని తలచింది
ఇంటింటి చెవులలో ఇంపుగా పల్కింది
పల్లెనుండి పట్నానికి ప్రవాసమొచ్చి
చూపుల్లో అమృతాన్ని నింపుకున్న
ఉషాదేవి సౌందర్యం
తొలిసారిగా చూసిన
కోడి కూసింది.

— మన్‌మోహన్ సహాయ్

స్వీకారం

గులాబిమాల (బుర్రకథ)

రచయిత్రి: శ్రీమతి సుంకర మణిరామచంద్రరావు
వెల: 15 పై.
ప్రతులకు: రచయిత్రిచిరునామా.

* * *

స్నేహపీఠం

తృతీయ కుసుమం
— జి. లజ
వెల: 85 పై.
ప్రతులకు:
స్నేహపీఠం, అమీనాపేట, ఏలూరు.

* * *

మాధవవర్మ, మైలమభీమ

కావ్యకర్త: శ్రీ దువ్వూరి జగన్నాథశర్మ
వెల: రు 25 రా
ప్రతులకు: నట్రాజ్ పబ్లికేషన్స్ రామచంద్రపురం (తూ. గో జిల్లా)

* * *

మహర్షి శ్రీ స్వామి దయానంద సరస్వతి

రచయిత డా॥ వి. ఆర్. రామకృష్ణారెడ్డి
వెల రూపాయి
ప్రతులకు: రచయితచిరునామా 1712 రిసాలాబజారు పొలారం, సికింద్రాబాద్‌కు వ్రాయాలి.

* * *

రక్తాంజలి (నాటకం)

రచన: శ్రీ చిట్టూరి
వెల: రెండు రూపాయలు

ఆశాజీవి (నాటిక)

రచయిత: శ్రీ చిట్టూరి లక్ష్మణమూర్తి
వెల: 75 పై.
ప్రతులకు: శ్రీ చిట్టూరి లక్ష్మణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూలు వల్లూరు (వయా) అడంగల (మ॥ గో॥ జిల్లా)

మలేషియాను భారతదేశం సమర్థించటాన్ని ఇండోనేషియాను అమిత్రత్వంగా పరిగణించరాదని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడు పార్లమెంటు సలహా కమిటీలో అన్నారు.

తెలుసుకోతగ్గ విశేషాలు

ఫాసిస్టులపట్ల కొందరు అమెరికన్ల మమకారం

ఇతరవోట్ల ఊహించడానికి కూడా వీలు లేని పత్రికల పుస్తక ప్రచురణలు అమెరికాలో జరిగిపోతూంటాయి.

ఇటీవల వెలువడిన "టంకర్ బోర్డ్" (పిడుగు) అనే పంపుటి ఇటువంటి వాటిలో ఒకటి. అయితే ఇది వట్టిదేకాదు. దారి గట్టి వింత, ఫాసిస్టులపట్ల - ముఖ్యంగా గతంలో నాజీ హిట్లరుతో కలిసి పనిచేసిన వారిపట్ల అమెరికాలో కొన్నివరాలకు గల గౌరవమైన మమకారాన్ని బయటపెట్టే సంచిక ఇది.

ఈ ప్రచురణ వాస్తవానికి 1954 లో జర్మనీలో వెలువడిన "డెర్ స్టుర్మర్" అన్న నాజీ పత్రిక సంచికల అచ్చమైనవాద సంపుటి తప్ప మరొకటి కాదు. యూదు ద్వేషాన్ని ప్రచారం చేయడానికి ఆనాడు వెలువడిన పత్రిక అది. యూదు వ్యతిరేక వ్యవహారాల్లో హిటలు ముఖ్య పరిహాదాడయిన జూలియస్ స్ట్రైచర్ అ పత్రికా సంపాదకుడుగా ఉండేవాడు.

లక్షలాది యూదుల ఘోర దుర్మరణానికి కారకుల్లో ఒకరయిన ఈ స్ట్రైచర్‌కి నూరెంబర్గ్‌లో జరిగిన యుద్ధనేరస్థుల విచారణలో ఉరిశిక్షపడింది నరరూప రాక్షసుల్లో ఒకడయిన అతనిని ఉరితీశారు.

అతని సైద్ధాంతిక వారసులకు ఈ అమెరికా వర్గాలు ఈ రూపంలో తిరిగి రూపకల్పన చేయబూనుకున్నారు అంటేరాదు.

"ప్రాణానికికూడా తెగి చి, యూదు వమదాన్ని బట్టబయలు చేయడంలో స్ట్రైచర్ చూపిన ధైర్య సాహసాలకు నజీవ స్మారక చిహ్నంగా దీనిని వెలువరిస్తున్నాను కూడా 'టంకర్ బోర్డ్' సంపాదకులు తమ పీఠికలో చెప్పుకున్నారు.

వరహంతకులుగా ఉరికిక పొందిన ఈ కిరాతకుడి భావాలను, వద్దనిమిదీర్చి అనంతరం సముద్ధరించడానికి ఒడిగట్టినదెవరూ 'ప్రోగ్రెసివ్' అనే అమెరికా పత్రిక ఇటుకు జవాబుచెబుతూ ది. "నేషనల్ స్టేట్స్ రైట్స్‌పార్టీ" (జాతీయరాష్ట్రాలహక్కుల పార్టీ. అనే పార్టీ తంత్రచురణను వెలువరించిందని అ పత్రిక ప్రకటించింది.

అమెరికాలోని అనేక జాత్యహంకార పార్టీలలో ఇదొకటి ఇది 1953లో ఏర్పరిచింది. శుద్ధశ్వేత అమెరికా" దీనినిత్యం వీగ్రోలపైన యూదులపైన దాడులు జరపడం, తన ఈ లక్ష్యసాధనకు ఈ పార్టీ నిర్ణయించుకొన్న మార్గాలలో ఒకటి. అమెరికాలో ఇటువంటివి అన్ని ప్రాంతాల్లోనూ ఈ సంస్థకు వేలకొలది సభ్యులున్నారు. వారు అప్పుంగా మునుపటి నాజీ యస్ యస్. దళ సభ్యులు యూనిఫారాలనే ధరిస్తారు.

అమెరికాదక్షిణాది రాష్ట్రాల్లో వీగ్రోలపైన్, సభ్యులరాష్ట్రాల్లో అనియా జాతీయులపైన్, రెడ్ ఇండియన్ వాడలున్న రాష్ట్రాల్లో అజాతి వారిపైన్, ఉత్తరాది రాష్ట్రాల్లో యూదులు, ఇంగ్లండు జాతీయులపైన్, దురాగతాలు సాగించడం వీరి ప్రధాన కార్యక్రమం.

ఈ పార్టీకి పెద్దపెద్ద పత్రాసుదారులున్నారని అలబామారాష్ట్ర గవర్నర్ జార్జి వాలస్ వీరిలో ఒకడని, "ప్రోగ్రెసివ్" పత్రిక తెలిపింది.

అమెరికాలో అభ్యుదయవాదులపై కొనసాగుతున్న వేట

ఉన్మాది మెకార్థి నాయకత్వం క్రింద ప్రారంభమైన అభ్యుదయవాదుల వేట అమెరికాలో నేటికీ కొనసాగుతూనే ఉంది. మెకార్థి మరణానంతరం అది కొంత తగ్గుముఖం పట్టినట్లు కనబడినా, తిరిగి విజృంభించే లక్షణాలిప్పుడు కనబడుతున్నాయి.

మెకార్థి సృష్టించిన అమెరికా వ్యతిరేక దర్యాల విచారణ కమిటీ' తాజాగా ఒక విచారణ సాగిస్తూంది ముద్దాయిలు. క్రితం వేసవి సెలవుల్లో సరదాగా చూచి రావడానికి క్యూబా వెళ్ళి వచ్చిన 84 మంది అమెరికా విద్యార్థులు.

వీరు కమ్యూనిస్టు లేమీ కాదు. అసలు కమ్యూనిజం అంటేనే స్పష్టమైన అభిప్రాయాలు లేవు. పైగా వారిలో చాలా మంది సంపన్న కుటుంబాలకు చెందినవారు.

అయితే, అదంతా ఆ విచారణ కమిటీకి అనవసరం. పాఠశ్రుత్తా క్యూబా దేశంలో క్యూబా గారిపీచ్చినవాడుకాబట్టి. వారంతా దాని ప్రీస్టిజ్‌తో 'అంతర్జాతీయ కమ్యూనిజమ్ ఏజంటులే' అయిపోయారు. కాంగ్రెస్ (పార్లమెంటు దిగువసభ) సభ్యుడు రిచర్డ్ బకార్డ్ వారిపై ఒక పెద్ద అభియోగాలధ్యక్షం ఒకటి చదివాడు.

ఇంతకూ వారుచేసిననేరమేమిటయ్యాఅంటే, క్యూబాలో తాము చూచిన విషయాలను ఉన్నదున్నట్లు తెలియ తేలాడు — అంతే.

క్యూబా ప్రజలు చాల చక్కని విద్యా సౌకర్యాలనుకలవిస్తున్నారని, మిచిగన్ విశ్వవిద్యాలయంలో ఇటీవలనే పాహిత్యంలో పట్టభద్ర పరీక్షకు కూచున్న కుమారి ఆర్లీన్ కోహెన్ తెలిపింది "విప్లవంలో అందరూ ఉన్నారు సమగ్రమైన భవిష్యత్తు ప్రజల ముందుంది అక్కడ అందరికీ సంపూర్ణస్వేచ్ఛ ఉంద ని అమె తాను చూచిన విషయాలను తెలిపింది.

క్యూబా ప్రజలందరూ ఒక్కటై, తమ విప్లవాన్ని కాపాడుకుంటున్నారు. అ క్కడ జాతి వివక్ష లేదు ఇవే నన్ను ప్రత్యేకంగా ఆకర్షించాయి' ని ఫిలడెల్ఫియా విశ్వవిద్యాలయ విద్యార్థిని కుమారి వర్జీనియా తెలిపింది.'

అక్కడ నాకు నచ్చనిదల్లా అమెరికావారి ఆదీనంలో గ్వాంటనామో సైనిక స్థావరం ఉండడం. అ స్థావరంలోని అమెరికా సైనికులు ప్రతిరోజూ క్యూబా పనివారిని హత్య చేస్తున్నారు. అవమాన పడుతున్నారు"ని అమె వెల్లడి చేసింది.

అబ్బందంలో తక్కిన 82మంది విద్యార్థులూ తెలిసినదీ ఇంచుమించు ఇదే. ఈ విషయాలు తెలపడం "అమెరికా వ్యతిరేకచర్యల కమిటీ దృష్టిలో "కమ్యూనిస్టు విధ్వంసక చర్యలు తప్ప మరొకటికాదు." అందులోనూ. ఈ విద్యార్థులు తాము స్వయంగా చూచిన విషయాలను తమతోడి విద్యార్థులకూ, తక్కినవారికీ తెలియజేస్తామన్నారు.

నిత్యమన్నా, కమ్యూనిజమన్నా ఒకేలాంటి ప్రమాదకర విషయాలకు భావించి చిరులు కొక్కే అమెరికా అభివృద్ధి విరోధక చరాలు ఈ విద్యార్థులపై విరుచుకు పడక ఏమిచేస్తారు.

గోల్డు వాటర్ అమెరికా అధ్యక్షుడైతే

తాను అధ్యక్షుడుగా ఎన్నికయితే అమెరికా ప్రజల అరచేతిలో ఎలాంటి "స్వర్గాన్ని" తెచ్చిపెడతాడో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి బారీగోల్డ్‌వాటర్, తన ఎన్నికల ప్రసంగాల్లో వివరించి చెబుతున్నాడు.

ప్రజలపొమ్ము దురాలాచేయడం ఇక ఉండదట. అంటే "అవసరమయిన దానికన్నా' ఎక్కువగా ఉన్న వారి ఉద్యోగాలు ఊడతీస్తాడు. సంవత్సరానికి అయిదువందల కోట్లదాల్లు ప్రభుత్వానికి అదా చేస్తానంటున్నాడు.

పనివారి కడుపుకొట్టడానికి ఉపయోగించే ఈ పొదుపు అస్త్రాన్ని మారణాయుధాల ఉత్పత్తి విషయంలో విసర్జిస్తాడట ఇప్పుగున్న వాటికన్నా పెద్దవీ, మేలయిన ఆయుధాలను పుష్కలంగానమకూర్చుకొడట క్షత్రురాకెట్‌లను మధ్ర కోనేద్వంసంచేయగల రాకెట్‌విధ్వంసక రాకెట్"లూ, అణుశక్తి చోదిత అణుబాంబర్ విమానాలూ, రోదసి మీదుగా ప్రయోగించే సరికొత్త అయుధాలూ, ఇదే తరహాలో ఇంకా అనేకం.ఇవన్ని ఈఉన్మాది అమెరికా ప్రజలకు ఇచ్చే వరప్రసాదాలు.

అక్కడ పనివారి కడుపుకొట్టి పొదుపు-ఇక్కడ ప్రజల రక్తం పిండి మారణాయుధాలఉత్పత్తికి అపార ధనరాసులూ- ఇదే గోల్డువాటర్ అధ్యక్షుడుగా ఎన్నికయితే అమెరికా ప్రభుత్వం అనుసరించగల విధానం.

ఇతను చేపట్టగల ఆయుధోత్పత్తి కార్యక్రమంవల్ల అమెరికా ప్రజలపై ఏపాటి భారం పడగలదని 'చికాగో డెయిలీన్యూస్" పత్రిక విలేకరి రక్షణశాఖ నిపుణులను అడిగాడు

రాకెట్ విధ్వంసక రాకెట్‌లను, రోదసి మీదుగా ప్రయోగించేఆయుధాలనూ, అణుశక్తి చోదిత అణుబాంబర్ విమానాలనూ తయారు చేయడానికి అయిదువేల కోట్ల డాలర్లకన్నా ఎక్కువే ఖర్చవుతుందని అ నిపుణులు అందనా.

ఈ అందనాను అధారంలేకుండా మిలిటరీ మోమ్మె రిజిస్టర్' అనే పత్రిక మరికొన్ని అంచనాలు వేసింది. ఈ అంచనాల్లో తేలిందేమిటంటే-గోల్డువాటర్ దొరగారు ఎన్నికయి వైట్‌హౌస్‌లో అధ్యక్ష సింహాసనాన్ని అలంకరిస్తే ప్రత్యక్షంగా సైనికపద్దు కింద ఏటా 6,800కోట్ల డాలర్లుఖర్చవుతుంది. అంటేఇప్పటికన్న సంవత్సరానికి అరువందల కోట్ల డాలర్లు ఎక్కువన్నమాట.

కాని ప్రభుత్వానికి సంవత్సరానికి అయిదువందల కోట్లు అదా చేస్తానంటున్నాడు ఎలా మరి? విన్యం ప్రజారోగ్యం, రోడ్లు రైతులకు సహాయం - ఇటువంటి పద్దులు ఉన్నాయిగా వాటిలో కోత పెట్టడం అమెరికా పాలకవర్గానికి కొత్త ఏమీ కాదు. ఆ మార్గాన్నే గోల్డువాటర్ చేపట్టగలడు.

ఇదీ తాను అధ్యక్షుడయితే గోల్డ్‌వాటర్ అమెరికా ప్రజల అరచేతిలో తెచ్చిపెట్టే "స్వర్గం."

నేటి ప్రపంచం:

వియత్నామ్ రంగంలో తిరిగి అమెరికా కవ్వింపు చర్యలు

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి కవ్వింపు చర్యలకు ఒడిగట్టింది. టోంకిన్ సింధుశాఖలో తిరుగుతూన్న తమ డిస్ట్రాయిర్లపైపు చీకట్లో ఏవో గుర్తుతెలియని నావలు వచ్చాయనీ, వాటి వేగమూ, ధోరణి చూస్తే తమ నావలపై దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే వస్తున్నట్లు స్పష్టమయిందనీ తమ నౌకలు "హెచ్చరికగా కాల్పులు" జరపడంతో అవి చీకట్లోనే మాయమయాయనీ అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

అ వెంటనే తమ రక్షణకు అవసరమనుకొనే చర్యలన్నింటినీ తీసుకోవలసిందిగా అధ్యక్షులు జాన్సన్ అ ప్రాంతంలోని అమెరికా సాయుధ బలాలకు ఉత్తరువులు జారీ చేశారు.

మతిభ్రమణంలో ఉన్నవారికి ఏవేవో దృశ్యాలు కనబడుతున్నట్లనిపించే విధంగా ఉంటుంది ఇదంతా వింటుంటే కాని తమ స్వదేశానికి కొన్నివేలమైళ్ళ దూరంలోఉన్న వియత్నామ్ ప్రజారిపబ్లిక్ (ఉత్తర వియత్నామ్) సమీపజలాల్లో - అహంకారం వస్తే ప్రవ దంలో ఎక్కడైనాసరే - ఇష్టంవచ్చినట్లు వహరించే హక్కు తమ యుద్ధనౌకలకూ, విమానాలకూ ఉన్నట్లు వ్యవహరించే అమెరికా దురాక్రమణదారుల మతిభ్రమణం మూర్ఖత అటువంటిదికాదని ఇటీవలి చరిత్ర స్పష్టం చేస్తూంది. తమ దుష్ట వ్యూహాలను కొనసాగిం చు కొనేందుకు తగిన సాకుగా ఏవేవో సంఘటనలను సృష్టించుకొనే ఉన్మాదం ఇది.

ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ఈ విషయాన్ని స్పష్టం చేసింది తమపై దురాక్రమణ చర్యలను సాగి చే దు కు సాకులను సృష్టించుకునే ఉద్దేశంతోనే అమెరికా ఈ హంగామా చేస్తున్నదని అ ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా కవ్వింపు వ్యవహారాలను అరికట్టేందుకు అవసరమయిన చర్యలను తీసుకోవలసిందిగా జాతీయ భద్రతా సంఘాన్ని కోరింది.

అమెరికా ప్రవర్తన ప్రపంచంలో కాంతిని అత్యుదయాన్ని కోరే పౌరందరి ఆగ్రహానికి గురి అయిందనేదుకు సుప్రసిద్ధ బ్రిటిష్‌తాత్వికుడూ బ్రిటన్‌లోని అణ్వస్త్ర వ్యతిరేక ఉద్యమ నాయకుల్లో ఒకరూ అయిన బెర్ట్రాండ్‌రస్సెల్ చేసిన ప్రకటన ప్రస్ఫుటం చేస్తూంది. టోంకిన్ సింధుశాఖలో ఉద్రిక్తతతిరిగి తీవ్రం కావడానికి బాధ్యత అంతా అమెరికాదే అని నిస్సంకోచంగా అనిపించాడు. తనపైకి నౌకలే వో వస్తున్నాయనే నెపంతో పాలకో అ మెరికా యుద్ధ నావలు ఉత్తర వియత్నామ్ తీరాలపై దాడులు జరపడం "అమెరికా అధ్యక్షుని ఉత్తరపులపైపడిగినా,లేదా అయన పై ఒత్తిడి శేవశంతోసం పై నిక వర్గాలు తలపెట్టినదే అయినా, ప్రపంచ ప్రజలందరూ ఈ చర్యలను ఖండించాలి"ని అయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంకా ఎక్కువగా దురాక్రమణ చర్యలు జరపడంవల్ల కలిగే దారుణ దుష్పరిణామాలను కప్పిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా, వియత్నామ్‌లో తాము అనుసరిస్తూన్న దివాళాకోరు విధానాన్ని అమెరికా కాపాడుకో తాండ"వి కూడా అయన అ దీరంగా తెలిపారు.

టోంకిన్ సింధుశాఖలో ఇప్పుడు జరిగిన సంఘటనా. ఇంతకుముందు జరిగినదీ కూడా అమెరికా ప్రభుత్వ అనుమతితో జరిగిన దొందుకు చర్యలే అని అన్నారు. కాంతికి ప్రమాదకరమయిన చర్యలను ప్రపంచ ప్రజలంతా ఖండించాలని విజ్ఞప్తిచేశారు.

టోంకిన్ సింధుశాఖలో తన చర్యలవల్ల కలిగే దారుణ పరిణామాలకు అమెరికా